ప్రజల చేతిలో

www.ayudamdaily.com

ఆయుధం

The Common People's Voice

మంగళవారం | అక్టోబరు 27, 2026 | సంపుటి : 7 | సంచిక : 123 | పేజీలు : 2



పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్
- వరంగల్- ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్ష సమావేశం..

వరంగల్, ఆయుధం: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ లను గుర్తించి, కొత్త ఓటరు నమోదులు పెద్ద సంఖ్యలో జరిగేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సూచించారు. AGR గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని గ్రేటర్ వరంగల్ 43వ, 44వ, 45వ, 46వ, 64వ డివిజన్ల పరిధిలోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు ప్రక్రియపై 100 ఓట్ల బాధ్యులు, ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి పట్టభద్రుడికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఖమ్మంనల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి మసూద్, మాజీ కార్పొరేటర్ ఆవల రాధికా రెడ్డి, మాజీ PACS చైర్మన్ ఊకంటి వసం రెడ్డి, దొపతి జయపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, వినోద్ కుమార్, తదితరులు ఉన్నారు.

ఓటరు నమోదు కేంద్రాన్ని ప్రారంభం

వర్ధన్నపేట నియోజకవర్గ గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని అరెపల్లి గ్రామం, 2వ డివిజన్ పరిధిలోని వంగపహాడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదు కోసం ఏర్పాటు చేసిన ఉచిత ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎనుగుల రాకేష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ మసూద్, మాజీ రైతుబంధు కోఆర్డినేటర్ ఎల్లవుల లలిత యాదవ్, 3వ డివిజన్ మాజీ అధ్యక్షులు నేరెళ్ల రాజు, 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ రవి నాయక్, మాజీ అధ్యక్షులు గండు అశోక్ యాదవ్, బుద్ధ వెంకన్న, గణిపాక విజయ్ ఉస్మాన్, ఆదమ్ పాల్గొన్నారు.



తుమ్మిడిహెట్టికి అభ్యంతరం లేదు

కమిటీ వేయండి: దేవేంద్ర ఫడణవీస్



ముంబయి, ఆయుధం

మహారాష్ట్రపై ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి గతంలో కుదిరిన ఒప్పందాన్ని పున:పరిశీలించేందుకు తమకు అభ్యంతరం లేదని, తెలంగాణ నీటి అవసరాలకు సహకరిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కేంద్ర జలసంఘం అధ్యయనంతో పాటు రెండు రాష్ట్రాల అధికారులతో కూడిన కమిటీ అన్ని అంశాలను పరిశీలించాలని ప్రతిపాదించారు. ముంపు, ప్రభావిత ప్రాంతానికి సంబంధించి ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు. తెలంగాణ నీటి అవసరాలు, వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రను కోరారు.

తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ముంబయిలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్‌లో కీలక సమావేశం జరిగింది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తు పెంపు, నీటి లభ్యత, ముంపు ప్రభావం, ఇతర సాంకేతిక అంశాలపై సమావేశంలో చర్చ జరిగింది. రాష్ట్ర ప్రతిపాదనపై మహారాష్ట్ర సీఎం సానుకూలంగా స్పందించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. సమావేశం ప్రారంభంలో ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్... తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. 2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందన్న ఆయన... ఆ ఎత్తుతో నిర్మిస్తే తెలంగాణ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని వివరించారు. ప్రాజెక్టు నిర్వహణ వ్యయం కూడా ముఖ్యమైన అంశమని, గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని (మిగతా 2లో..)



బాణాసంచా విక్రయాలకు అనుమతులకై దరఖాస్తులు

- పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్

హనుమకొండ, ఆయుధం: రానున్న దీపావళి పండుగ సందర్భంగా తాత్కాలిక బాణాసంచా విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు కోరే వారు, అవసరమైన ధ్రువపత్రాలతో కూడిన పూర్తి దరఖాస్తులను నవంబర్ 2వ తేదీలోపు సంబంధిత డీసీపీ కార్యాలయంలో సమర్పించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ తెలిపారు. దరఖాస్తుతో పాటు అగ్నిమాపక శాఖ జారీ చేసిన ఎన్ఓసీ, స్థల యజమాని లేదా సంబంధిత ప్రభుత్వ అధికారి అనుమతి పత్రం, జీఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, గతంలో లైసెన్స్ ఉంటే దాని ప్రతితో పాటు, అవసరమైన చోట్ల పక్క స్థల యజమానుల అనుమతి పత్రాలు, సైట్ ప్లాన్ బ్లూప్రింట్ సమర్పించాలి. అలాగే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆధాలత్ శాఖలో ప్రభుత్వ ఖజానాకు రూ.800 చెల్లించిన బ్యాంక్ చలాన్‌ను జతచేయాలి. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం సంబంధిత డీసీపీ స్థాయి అధికారులు నిబంధనల ప్రకారం అనుమతులు జారీ చేస్తారని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి

తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ వెంకటనారాయణ పిలుపు

- పోపా ప్రతిభ అవార్డు - 2026 ప్రదానోత్సవం



వరంగల్, ఆయుధం: వరంగల్ ఉమ్మడి జిల్లా పోపా (పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో శివనగర్ పద్మశాలి కళ్యాణ మండపంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పద్మశాలీలు ప్రతిభతో ఉన్నత శిఖరాల అధిరోహించి అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని పిలుపునిచ్చారు సంఘటితంగా రాజకీయాల్లో కూడా రాణించాలని అన్నారు. మరొక ముఖ్య అతిథి పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గూడూరు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పద్మశాలీల నైపుణ్యత పెంచడం కొరకు ఆర్థికంగా చేయూతనియడం కొరకు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. విశిష్ట అతిథిగా హాజరైన మాజీ రాజ్యసభ సభ్యులు రాపోలు ఆనందభాస్కర్ మాట్లాడుతూ పిల్లల్లో చిన్నప్పటి నుండే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, భవిష్యత్తులో జరిగే నూతన మార్పులకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవడం ఈ ప్రస్తుత తరుణంలో అతి ముఖ్యమని, పద్మశాలి విద్యార్థులు పుట్టుకతోనే మేధావి వర్గమని, ఉన్నత ఆశయ సాధనే లక్ష్యంగా చదువుకొని తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆదర్శంగా నిలవాలని సూచించారు. పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థులు ప్రతిభతో ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సివిల్స్ లో రాణించాలని, పేద విద్యార్థులకు తోడ్పాటు అందించాలని అన్నారు. 150 మంది విద్యార్థులకు సర్టిఫికెట్, షీల్డులు, ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు అతిథులతో ప్రదానం చేయడం జరిగింది. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో, పద్మశాలి కులబాంధవులతో ప్రాంగణమంతా సందడిగా మారింది.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారు సుమ్మా రావు, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ దోమల మహేశ్వర్, డాక్టర్ వినోద్, దుస్సా జనార్ధన్, చిలక మారి వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, గడ్డం కేశవమూర్తి పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, అవార్డ్స్ కమిటీ కన్వీనర్ గోషికొండ సుధాకర్, మాటేటి అశోక్, మాటేటి సంతోష్ కుమార్, బైరి శ్యాంసుందర్, గుండేటి సతీష్, ములుక రాజు, దిడ్డి అనిల్, ఆడెపు శ్యామ్, అయిత నవీన్, రాగుల భరత్, వట్నాల సత్యనారాయణ, మెరుగు సుభాష్, చెన్నూరి రమేష్, తుమ్మ రమేష్, వంగరి వేణుగోపాల్, జంజిరాల మధు, గుండు రవి ప్రసాద్, కందగట్ల రాకేష్, బేతి అశోక్, చిప్ప వెంకటేశ్వర్లు, శివ, వద్నాల సదానందం, గొట్టిముక్కుల శ్యామ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.







పట్టభద్రుల ఓటరు నమోదుకు కృషి చేద్దాం


- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, ఆయుధం: పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ భాగస్వాములై అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు అయ్యేలా కృషి చేద్దామని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 60వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో సోమవారం రోజున పట్టభద్రులను కలిసి ఓటరు నమోదు కోసం అవసరమైన ఫారం18ను అందజేశారు. అర్హులైన పట్టభద్రులందరూ ఫారం 18 ద్వారా తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని ఆయన సూచించారు. పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన వారందరూ నమోదు చేసుకునేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఇప్పటికే సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల డివిజన్ ఇంచార్జ్ రఘు, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ బాధ్యులు జనార్ధన్, డివిజన్ సీనియర్ నాయకులు తోట నవీన్, విజయపాల్ కాలనీ బీఎల్ఏ విష్ణు, టీచర్స్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలి

- ఓటరు దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

2 లో



మహనీయుడు వాల్మీకి మహర్షి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- కలెక్టరేట్ లో ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

హనుమకొండ, ఆయుధం: రామాయణం మహా కావ్యాన్ని అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రామాయణ కావ్య కర్త మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్ర పటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి , అదనపు కలెక్టర్ ఎన్. రవి, తదితరులు పూలమాలవేశారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహర్షి వాల్మీకి చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని అభివృద్ధి మార్గంలో ముందుకు నడవాలని సూచించారు. మహర్షి వాల్మీకి కేవలం ఒక కవి మాత్రమే కాదు అని మన సంస్కృతి, ధర్మానికి మూలాలకు వెలుగునిచ్చిన మార్గదర్శి అని తెలిపారు. మహర్షి వాల్మీకి చూపిన ధర్మ మార్గంలో నడవడం, సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి ఎస్. లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ శేషాద్రి, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు

- కంట్రోల్ రూమ్‌లు, అత్యవసర మరమ్మతుల బృందాలు సిద్ధం
- విద్యుత్ సామగ్రి బఫర్ స్టాక్‌తో పాటు ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు
- టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

2 లో





ఎస్ఐఆర్ ప్రక్రియను

గడువులోగా పూర్తి చేయాలి

- ఓటరు దరఖాస్తుల పరిష్కారం, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి.
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

హైదరాబాద్, ఆయుధం: ఎస్ఐఆర్-2026 ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. ఓటరు దరఖాస్తుల పరిష్కారం, సంబంధిత రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.సోమవారం రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్ఐఆర్-2026 కార్యక్రమంపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ములుగు సమీకృత కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బోర్డుడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌కు సంబంధించిన అన్ని నోటీసులపై ప్రక్రియను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనర్హులుగా గుర్తించిన ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తగిన ఆధారాలతో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్‌లో తిరస్కరణ కేసులకు సంబంధించి, తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా పేర్కొంటూ తప్పనిసరిగా స్పీకింగ్ ఆర్డర్ జారీ చేయాలని ఆదేశించారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను నవంబర్ 5లోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. బూత్‌స్థాయి అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు తమ కార్యాలయాల్లో ఎస్ఐఆర్-2026కు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించి భద్రపరచాలని ఆదేశించారు. శాసనమండలి నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఫారం-18 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. శాసన మండలి ఎన్నికలకు సంబంధించిన నివేదికను పత్రికలు, ప్రసార మాధ్యమాలకు అందించాలని సూచించారు. సహాయ ఎన్నికల నమోదు అధికారులు, నియమిత అధికారుల కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై ఆ నివేదికను ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, ఎన్నికల సెక్షన్ సిబ్బంది సలీం, నితీష్, సీనియర్ అసిస్టెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మిడిహెట్టికి

అభ్యంతరం లేదు

(మొదటి పేజీ తరువాయి..)

తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమని వివరించారు. బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని... అక్కడ అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, ఆ రాష్ట్ర పరిహార విధానం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు.
తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. వెనుకబడిన అటవీ ప్రాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొన్నారు.రాష్ట్ర ప్రతిపాదనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్ సానుకూలంగా స్పందించారు.తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని... సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించి ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని కోరారు.



ఇది కాలం తెచ్చిన కరవు కాదు..

కాంగ్రెస్ తెచ్చిన కరవు

హైదరాబాద్, ఆయుధం: తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్ విసిరారు. తుమ్మిడిహెట్టి నుంచి ఎల్లంపల్లికి గ్రావిటీతో నీళ్లు తెస్తామంటున్నారనీ, అదే నిరూపిస్తే.. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నారు.. ఎల్లంపల్లికి గ్రావిటీతో నీళ్లు తేవడం కుదరదని తేలితే ఉత్తమ్ రాజీనామా చేస్తారా? అని సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం.. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్‌ను కలిసిన నేపథ్యంలో.. హరీశ్‌రావు సోమవారం విలేకరులతో మాట్లాడారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు డీపీఆర్‌ను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ''తెలంగాణ కంటే ఏపీలో వర్షపాత లోటు ఎక్కువ. అలాంటిది.. ఇక్కడ క్రాప్ holiday ఎందుకు ఉంది? ఏపీలో ఎందుకు లేదు? దేవాదుల వద్ద పంపులు నడిపి ఉంటే వరంగల్ జిల్లాకు కరవు ఉండేది కాదు. శ్రీశైలంలో నీళ్లు ఉన్నా ఎందుకు ఎత్తిపోయలేదు. కల్వకుర్తిలో ఐదు మోటార్లున్నా రెండు మోటార్లే నడుపుతున్నారు. అది కూడా రెండు గంటలే నడుపుతున్నారు. శ్రీశైలం నుంచి ఏపీ తీసుకెళ్తున్నదెంత? తెలంగాణ తీసుకొస్తున్నదెంత? దేవాదుల, కల్వకుర్తి పంపుల వాడకంపై శ్వేతపత్రం విడుదల చేయాలి. కన్నెపల్లి వద్ద నీళ్లను అవకాశం ఉన్నా ఎందుకు ఎత్తిపోయలేదు. ఇది కాలం తెచ్చిన కరవు కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరవే. ఇవాళ సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రకు వెళ్లారు. మేం 2014లో ప్రభుత్వంలోకి వచ్చిన 42 రోజుల్లోనే ఆ రాష్ట్రంతో చర్చలు జరిపాం. కానీ, రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెయ్యి రోజుల తర్వాత చర్చలు జరిపారు. మూడేళ్లు కాలయాపన చేసి ఇప్పుడు మహారాష్ట్ర వెళ్లారు'' అని హరీశ్‌రావు అన్నారు.

ప్రజావాణిలో 153

అర్జీలు స్వీకరణ

వరంగల్, ఆయుధం: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 153 అర్జీలను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 55, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు 24, డీఆర్‌డీఏకు 8, హౌసింగ్ శాఖకు 11 అర్జీలు రాగా, ఇతర శాఖలకు సంబంధించి మరో 55 అర్జీలు అందాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.

వెట్టిచాకిరీ నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

- స్వేచ్ఛా రథంను జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఆయుధం: వెట్టిచాకిరీ నిర్మూలనకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.నాగరాజు పేర్కొన్నారు. వెట్టిచాకిరీకి గురైన కార్మికులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా,సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మేర కార్పొరేషన్ చైర్మెన్ వెంకట్రాజం, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్ మీ పని, మీ జీవితం, మీ స్వేచ్ఛ అనే గోడపత్రికను ఆవిష్కరించి, వెట్టి చాకిరి పై అవేర్నెస్ కల్పించేందుకు ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వర్ధన్న పేట ఎమ్మెల్యే రిటైర్డ్ ఐపీఎస్ కె.ఆర్.నాగరాజు మాట్లాడుతూ... వెట్టిచాకిరీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. ఘటనలను గుర్తించడంలో ప్రభుత్వ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, బాధితులను సకాలంలో గుర్తించి రక్షణ,పునరావాసం, అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడైనా వెట్టిచాకిరీ జరుగుతున్నట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయని వారిని అరికట్టుటకు అవగాహన కల్పించాలని తెలిపారు. అడ్వాన్స్‌లు, అప్పులు, వేతనాలు నిలిపివేయడం, బెదిరింపులు, బలవంతం, మోసం వంటి పద్ధతుల ద్వారా కార్మికులను పనిలో బంధించే పరిస్థితులు ఏర్పడవచ్చని, అలాంటి పరిస్థితులను గమనించి లేబర్స్ కు న్యాయం చేయాలని పేర్కొన్నారు. కొన్నిసార్లు బాధితులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించలేకపోవడం, హక్కులపై అవగాహన లేకపోవడం, యజమానుల నుంచి ప్రతీకార చర్యలు ఎదురవుతాయనే భయంతో ఫిర్యాదు చేయకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు వెలుగులోకి రావడం లేనిదని, ఇట్టి వెట్టి చాకిరి పనుల వర్కర్స్ కు అవేర్నెస్ కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, బాధితులు ఫిర్యాదు చేసేందుకు అందుబాటులో ఉన్న బాండెడ్ లేబర్ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 08069434343 గురించి విస్తృతంగా ప్రచారం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం మన్నారు. వెట్టిచాకిరీ అనేది కార్మికుల స్వేచ్ఛను హరించి, వారి హక్కులను కాలరాసే తీవ్రమైన దోపిడీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, వరంగల్ భార్గవ్ ప్రభుత్వ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ, ఆయుధం: ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుండి అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని త్వరగా పరిష్కరించాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉండకుండా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు.
హనుమకొండ జిల్లా కలెక్టరేట్ తో పాటు హనుమకొండ, పరకాల ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి 303 అర్జీలు అందాయి. ఇందులో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో 150 అర్జీలు అందగా, ఆర్డీవో కార్యాలయాల్లో 16, ఎంపీడీవో కార్యాలయాల్లో 137 అర్జీలను అధికారులు స్వీకరించారు.



ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ.. ప్రతి శాఖలోని ఉద్యోగులకు మీప్రమాణం (MeePramanam) యాప్ ద్వారా ముఖ గుర్తింపు ఆధారిత హాజరు వ్యవస్థను అమలు చేయాలన్నారు. ఈ వ్యవస్థలో ఉద్యోగులు కార్యాలయ పరిధిలో మొబైల్ ద్వారా రోజువారీ హాజరు నమోదు చేయాలన్నారు. జిల్లాకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన ప్రతి ఉద్యోగి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. జిల్లాలోని పలు గ్రామాలలో భూముల రీ సర్వే జరుగుతుందని, సాగునీటి పారుదల, పంచాయతీరాజ్, ఇతర ప్రభుత్వ శాఖలకు సంబంధించిన భూముల రికార్డులు, వివరాలతో సంబంధిత శాఖల అధికారులు రీసర్వే ద్వారా ధ్రువీకరణ చేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ శేషాద్రి, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో అలసత్వం వీడండి

- బల్దియా కమిషనర్ వెంకన్న
- ప్రజావాణిలో 113 దరఖాస్తుల స్వీకరణ

వరంగల్, ఆయుధం: ప్రజల సమస్యల పరిష్కారం లో అలసత్వాన్ని వీడాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న అధికారులను ఆదేశించారు.సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదుల సంబంధ దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావానికి అనుగుణంగా సంబంధిత విభాగాలకు బదలాయించారు. గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యాన్ని సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. గత వారం ప్రజావాణిలో స్వీకరించిన వినతుల పరిష్కార స్థితిగతులను కమిషనర్ విభాగాల వారీగా సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, తీసుకున్న చర్యలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం చోటుచేసుకుంటే సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రతి పౌర సేవలో పారదర్శకత, జవాబుదారీతనం, వేగం ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు.
ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ - 39, ఇంజినీరింగ్ - 48, ఆరోగ్యం, పారిశుద్ధ్యం - 15, రెవెన్యూ - 10, హార్టికల్చర్ - 01 చొప్పున మొత్తం 113 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్‌బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



నడికూడలో పీహెచ్సీ ప్రారంభం

నడికూడ, ఆయుధం: నడికూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నడికూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువవుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ప్రైవేటు హాస్పిటల్స్ కు దీటుగా ప్రభుత్వ హాస్పిటల్స్ ఉన్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని అన్నారు.

వెట్టిచాకిరీ నిర్మూలన, అక్రమ రవాణాను

అడ్డుకోవడమే లక్ష్యం

- జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- స్వేచ్ఛ రథం తో విస్తృత ప్రచారం

హనుమకొండ, ఆయుధం: వెట్టిచాకిరీపై అవగాహన కల్పించడం, బాండెడ్ లేబర్ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ 08069434343ను ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రవ్యాప్త అవగాహన ప్రచార కార్యక్రమంలో భాగంగా స్వేచ్ఛ రథం వాహనాన్ని సోమవారం కలెక్టరెట్ లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార వాహనం హనుమకొండ జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తూ, వెట్టిచాకిరీ, కార్మికుల హక్కులు, దోపిడీకి గురైన సందర్భాల్లో ఫిర్యాదు చేసేందుకు అందుబాటులో ఉన్న విధానాలపై ప్రజలకు, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికులకు అవగాహన కల్పించనుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ... వెట్టిచాకిరీ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని, వెట్టిచాకిరీకి గురైన వ్యక్తులను గుర్తించడం, వారిని రక్షించడం, పునరావాసం కల్పించడం, అవసరమైన సహాయాన్ని అందించడం కోసం సంబంధిత శాఖలు కృషి చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు, క్వారీలతో పాటు వెట్టిచాకిరీ చోటుచేసుకునే అవకాశం ఉన్న ఇతర పని ప్రదేశాల్లోని అసంఘటిత, ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మిక రంగాలపై ఈ ప్రచారం ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు ఈ ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని.... ఇందులో భాగంగా IEC (సమాచారం, విద్య, కమ్యూనికేషన్) సామగ్రిని ప్రజలకు అందించడంతో పాటు, ప్రజలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్న కార్మికులకు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ గురించి విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కార్మికులకు తమ హక్కులపై అవగాహన లేకపోవడం, అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థల గురించి తెలియకపోవడం లేదా ప్రతీకార చర్యలకు భయపడటం వల్ల వెట్టిచాకిరీ అనేక సందర్భాల్లో వెలుగులోకి రాకుండా ఉండవచ్చని... అడ్వాన్స్‌లు, అప్పులు, బలవంతం, బెదిరింపులు, మోసం లేదా పని నుంచి బయటకు వెళ్లే స్వేచ్ఛను పరిమితం చేయడం వంటి మార్గాల ద్వారా కార్మికులు వెట్టిచాకిరీలో చిక్కుకునే అవకాశం ఉందని... 'స్వేచ్ఛా రథం' ద్వారా వెట్టిచాకిరీని ఎలా గుర్తించాలి, ఎక్కడ ఫిర్యాదు చేయాలి, ప్రభుత్వ అధికారులు ఎలా స్పందించగలరు అనే విషయాలపై క్షేత్ర స్థాయి లో తెలియజేయాలన్నారు. ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ NGO కి సంబందించిన బృందం వెట్టిచాకిరి నిర్మూలన పైన ప్రదర్శించిన నాటకం అందరిని ఆకట్టుకుంది. అనంతరం... ప్రభుత్వ అధికారులు తమ విధి నిర్వహణలో భాగంగా వెట్టిచాకిరీకి గురైన వ్యక్తులను గుర్తించి, వారిని రక్షించి, పునరావాసం కల్పించడం ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం లో అదనపు కలెక్టర్ రవి , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, భార్గవ్ కార్మిక శాఖ, పోలీసు శాఖ/యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU), జిల్లా న్యాయ సేవల సంస్థ (DLSA), మహిళా, శిశు అభివృద్ధి శాఖ తదితర సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు

- టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం

హనుమకొండ, ఆయుధం: తుఫాను తీవ్రత దృష్ట్యా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు టీజీ ఎన్పీడీసీఎల్ అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సంస్థ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి 11 సర్కిళ్ల ఎస్ఈ లను ఆదేశించారు. సోమవారం హన్మకొండ నక్కలగుట్ట లోని ప్రధాన కార్యాలయంలో ఖమ్మం, కొత్తగూడెం, ములుగు, భూపాలపల్లి, మంచిర్యాల, వరంగల్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి సర్కిళ్లతో పాటు కరీంనగర్, హనుమకొండ సర్కిళ్లలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలకు సంబంధించిన ఎస్ఈలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి విద్యుత్ సరఫరా సంసిద్ధతపై సమీక్షించారు. ఈ సమీక్షలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సర్కిల్, డివిజన్, సబ్‌డివిజన్ స్థాయిల్లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, విద్యుత్ సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అధికారులు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండాలని స్పష్టం చేశారు. అత్యవసర మరమ్మతుల కోసం శాఖాపరమైన బ్రేక్‌డౌన్ గ్యాంగ్‌లతో పాటు ఏజెన్సీ సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, ఈఆర్‌టీ వాహనాలను అవసరమైన ప్రాంతాల్లో మోహరించాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు), విద్యుత్ స్తంభాలు, కండక్టర్లు, ఇన్సులేటర్లు తదితర అవసరమైన సామగ్రిని బఫర్ స్టాక్‌గా అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న గోదావరి పరివాహక ప్రాంతాల్లో నోడల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సీఎండీ సూచించారు. కార్పొరేట్ కార్యాలయం లోడ్ మానిటరింగ్ సెల్ నుంచి విద్యుత్ సరఫరా, లోడ్ పరిస్థితులు, విద్యుత్ అంతరాయాలు, మరమ్మతు పనుల పురోగతిని నోడల్ అధికారుల సమన్వయంతో ఎప్పటికప్పుడు సమీక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఫీడర్ల వారీగా, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వారీగా లోడ్, విద్యుత్ సరఫరా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, విద్యుత్ లైన్ల ఇంటర్‌లింకింగ్ సదుపాయాలను వినియోగించుకుంటూ, ఏదైనా లైన్ లేదా ఫీడర్ దెబ్బతిన్నప్పుడు సాధ్యమైనంత త్వరగా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరఫరాను పునరుద్ధరించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు.

కమిషనరేట్‌లో మహర్షి వాల్మీకి జయంతి

హనుమకొండ, ఆయుధం: మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో మహర్షి వాల్మీకి చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సమాజానికి ధర్మం, సత్యం, న్యాయం, మానవీయ విలువలను బోధిస్తుందని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు డీసీపీలు వి.శ్రీనివాస్, సురేష్, స్పెషల్ బ్రాంచి ఏసీపీ మదుసుధన్, హన్మకొండ ఏసీపీ నరసింహారావు, సిసిఎస్ ఏసీపీ సదయ్య, ఎఆర్ ఏసీపీలు సుదీంద్ర, నాగయ్య, అంతయ్య, ఆర్ఐలు స్పర్జన్ రాజ్, సతీష్, శ్రీధర్, చంద్రశేఖర్ తో పాటు ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695